క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గుర్రంపోడు : మండలంలోని కొప్పోలు, పిట్టలగూడెం, చేపూరు, పాల్వాయి, జూనూతుల సబ్‌స్టేషన్‌ల పరిధిలో మంగళవారం ఉదయం ఆరుగంటల నుంచి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ శ్రీకాంత్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవీ విద్యుత్ లేన్ల వెంట చెట్ల కొమ్మలు తొలగిస్తున్నందునా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

మిర్యాలగూడ టౌన్ : విద్యుదాఘాతంతో గేదె మృతి చెందిన ఘటన సోమవారం మండలంలోని తుంగపాడులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామం ఉగ్గిడి రామనర్సమ్మకు చెందిన సూడి గేదె గ్రామ శివారులో మేతకు వెళ్లింది. విద్యుత్ తీగలు స్తంభానికి వేళాడుతుండటంతో విద్యుత్ జీరో వైర్ తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.లక్ష రూపాయల ఉంటుందని బాధితురాలు రామనర్సమ్మ విలేకరులకు తెలిపింది.

జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నాగార్జునసాగర్ : నెట్‌బాల్ జాతీయ స్థాయి పోటీల్లో స్థానిక జెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి కప్పును గెలుచుకున్నారు. ఎప్రిల్ మాసంలో 25వ తేదీనుంచి 28వరకు ఢిల్లీ నిర్వహించిన జాతీయ స్థాయి సబ్ జూనియర్ నెట్‌బాల్ పోటీల్లో బాలికలు జె.సుష్మవిరాజ్, ఎండీ సభానూర్‌లు బంగారు పతకం సాధించారు. పి.బాలరాజు రజిత పతకం సాధించాడు. వీరిని ఆ పాఠశాల హెచ్‌ఎం సుందరి, పీఈటీ కిరణ్‌లు అభినందించారు.

ఆదర్శ ఉపాధ్యాయుడికి కవిశ్రేష్ఠ బిరుదు

నిడమనూరు : నిడమనూరు ఆదర్శ పాఠశాలలో తెలుగు పండిట్‌గా పని చేస్తున్న కుక్కడపు శ్రీనివాస్‌కు జాతీయ సాహిత్య పురస్కారంతో పాటు కవిశ్రేష్ఠ బిరుదును ప్రదానం చేశారు. తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక, ఎస్‌వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పటాన్‌చెరువులో ఏప్రిల్ 30న జరిగిన జాతీయ సాహిత్య సంబరాలు కార్యక్రమం భాగంగా అందజేశారు. ఈసందర్భంగా జాతీయ స్థాయిలో కవితలను నవవసంత శోభ అనే కవితను ఎంపిక చేసి కవిశ్రేష్ఠ బిరుదును ప్రదానం చేశారు నిర్వాహకులు. తనకు కవిశ్రేష్ఠ బిరుదు ప్రదానం చేయడం, తెలుగుబుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్ ఇవ్వడంపై శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు. కవిశ్రేష్ఠ బిరుదును పొందడంపై నిడమనూరు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రంజిత, అధ్యాపక బృందం కుక్కడపు శ్రీనివాస్‌ను అభినందించారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

దేవరకొండ : కాంట్రాక్ట్ అధ్యాపకులను ప్రభుత్వం క్రమబద్ధీకరించిన సందర్భంగా ఆదివారం దేవరకొండలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి దేవరకొండ డివిజన్ కాంట్రాక్ట్ అధ్యాపకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడారు. 23ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించడం హర్షణీయమని పేర్కొన్నారు. కేసీఆర్‌కు కాంట్రాక్ట్ అధ్యాపకుల కుటుంబాలు వెన్నంటి ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల సాయిలు, చింతపల్లి వెంకటయ్య, వాల్దాస్ రవి, ప్రభాకర్‌రెడ్డి, వాసునాయక్, నారాయణ, నరసింహా పాల్గొన్నారు.

వక్ఫ్ భూములపై సీఐడీ విచారణ

దేవరకొండ : పట్టణంలో వక్ఫ్ భూములపై సీఐడీ అధికారులు విచారణ చేపట్టనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఐడీ అధికారులు వక్ఫ్ బోర్డు భూములపై దృష్టి సారించారు. ఈ క్రమంలో రెండు రోజుల కిందట విచారణ కమిటీలోని సీఐడీ అధికారుల బృందం దేవరకొండ తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని వక్ఫ్ భూములకు సంబంధించి వివరాలు సేకరించినట్లు తెలుస్తుంది. వక్ఫ్ బోర్డు భూములు విచ్చలవిడిగా అన్యాక్రాంతం అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం వక్ఫ్ భూముల వివరాలు,అన్యాక్రాంతం అవుతున్న భూములపై విచారణకు కమిటీని ఏర్పాటు చేసింది. అందులో భాగంగా సీఐడీ అధికారులు దేవరకొండ తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి వివరాలు అడిగి తెలుసకున్నట్లు తహసీల్దార్ రాజు తెలిపారు. విచారణ నేపథ్యంలో సర్వే నిర్వహించేందుకు గాను సర్వేయర్‌ను కేటాయించాలని సీఐడీ అధికారులు కోరినట్లు తహసీల్దార్ తెలిపారు.

మంత్రి హరీశ్‌రావును కలిసిన ఆప్టో మెట్రిస్టులు

కొండమల్లేపల్లి : కంటి వెలుగు కార్యక్రమం ద్వారా గుర్తింపు పొందిన తమను కొనసాగించాలని కోరుతూ ఆప్టోమెట్రిస్టులు ఆదివారం వైద్యశాఖ మంత్రి హరీశ్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆప్టో మెట్రిస్టుల సేవలను నిరంతరం కొనసాగించేలా చూడాలని మంత్రిని కోరినట్లు పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో దేవానాయక్, లలిత, జయ, అనీల్‌కుమార్, కె.అరుణ, శ్రీనివాసరావు ఉన్నారు.

వాడ వాడలా కార్మిక జెండా రెపరెపలు



మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం శ్రేణులు



హాలియా : బీఆర్‌ఎస్‌కేవీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ర్యాలీలో ఎమ్మెల్యే భగత్

ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయా సంఘాల వారు జెండాను ఆవిష్కరించారు. ఆయా మండలాల్లో ఎమ్మెల్యేలు భాస్కర్‌రావు, భగత్, రవీంద్రకుమార్ జెండా ఆవిష్కరించారు. **- సాక్షి, నెట్‌వర్క్**



మిర్యాలగూడలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు



పెద్దవూరలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్‌కేవీ నాయకులు



మాడుగులపల్లి : సీపీఎం కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరిస్తున్న సుధాకర్‌రెడ్డి



మిర్యాలగూడ టౌన్ : ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో..



దేవరకొండలోని పర్వత్‌రెడ్డి భవన్‌లో..



గుర్రంపోడులో..



చింతపల్లి : సీపీఐ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే యాదగిరిరావు



నిడమనూరులో..



మిర్యాలగూడ అర్బన్ : ఎఫ్‌సీఐ వద్ద జెండా ఎగురవేస్తున్న డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్



నాగార్జునసాగర్ : జెండాను ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ కార్మికులు



గుర్రంపోడులో జెండాను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు



పెద్దవూరలో..



కొండమల్లేపల్లిలో ..



మిర్యాలగూడ అర్బన్ : ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో.

ధాన్యం దిగుమతుల్లో ఇబ్బందులు ఉండొద్దు

- ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా : ధాన్యం దిగుమతుల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ సూచించారు. సోమవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో అదనపు కలెక్టర్ బాస్కర్ రావుతో కలిసి రైస్ మిల్లర్లు, అధికారులతో ధాన్యం కొనుగోలుపై సమీక్ష నిర్వహించి మాట్లాడారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని ప్రస్తుత రబీ సీజన్‌లో 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారుల అంచనా అని ఇప్పటి వరకు రైతుల వద్ద నుంచి 54 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన పనిలేదని చెప్పారు. వర్షాలు వస్తున్నందున ఐకేపీ, సొసైటీ కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటవెంటనే కాంటాలు వేసి మిల్లులకు తరలించాలని సూచించారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పట్టణంలోని కనక మహాలక్ష్మి రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ జిల్లా డైరెక్టర్లు విరిగినేని అంజయ్య, జయరాం నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ చైర్మన్లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్లు గుంటుక వెంకట్‌రెడ్డి, గోపగాని బాస్కర్, వైస్ చైర్మను గుండెబోయిన వెంకన్న, గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పేలపూడి బాలకృష్ణ, వివిధ మండలాల తహసిల్దార్లు, ఏడీఏ, ఏఓలు ఉన్నారు.



త్రిపురారం నుంచి హాలయాకు బస్సులో వెళ్తున్న సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్

ఆర్టీసీ బస్సులో ఎమ్మెల్యే ప్రయాణం

త్రిపురారం : నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్ త్రిపురారం మండల కేంద్రం నుంచి హాలీయాలోని అయన నివాసానికి చేరుకోవడానికి త్రిపురారం మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి సాధారణ ప్రమాణికుడిగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. సోమవారం మే డే సందర్భంగా మండలంలో బీఆర్ఎస్‌కేవీ యూనియన్ నాయకులతో కలిసి జెండా ఏగురవేశారు. అనంతరం బస్సు ప్రయాణం చేస్తు ప్రయాణికులతో ముచ్చటించారు. ఆయన వెంట గిరిజన సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నరేందర్, రామచంద్రయ్య, ఖాసిం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తికి వీడ్కోలు



న్యాయమూర్తి మాధవిని సన్మానిస్తున్న మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ రెండో అదనపు న్యాయమూర్తిగా విధులు నిర్వర్తిస్తున్న వినుకొండ మాధవి ఖమ్మం మూడో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు బదిలీ అయ్యారు. సోమవారం రాత్రి కోర్టులో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయమూర్తి వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.స్వర్ణలత మాట్లాడారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తి వినుకొండ మాధవి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె. శ్రీనివాస్‌రెడ్డి, వాకిటి శ్రీనివాస్, సభ్యులు పవన్‌కుమార్, కామేశ్వర్‌రెడ్డి, కొంక వెంకన్న, శ్రీదేవి, మల్లేష్, ప్రసాద్, కృష్ణ, సైదులుతో పాటు సినియర్, జూనియన్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులున్నారు.

సినియర్ సివిల్ జడ్జిగా సుజయ్ బాధ్యతలు స్వీకరణ

మిర్యాలగూడ కోర్టులో సినియర్ సివిల్ జడ్జిగా సుజయ్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న సినియర్ సివిల్ జడ్జి అశాలత మహబూబ్‌నగర్ కోర్టుకు బదిలీ కాగా ఆ జిల్లా కోర్టులో సినియర్ సివిల్ జడ్జిగా పని చేస్తున్న సుజయ్ మిర్యాలగూడ కోర్టుకు బదిలీపై వచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన న్యాయమూర్తికి ఘనంగా స్వాగతం పలికారు.

ఎమ్మెల్యేపై వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదు

డిండి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకం కింద మంజూరైన లబ్ధిదారుల నుంచి బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, సర్పంచ్ పానుగోటి రవీందర్‌రావు, సంబంధిత శాఖాధికారులు డబ్బులు తీసుకున్నారని వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని మండల పరిధిలోని సింగరాజుపల్లి గ్రామం దళిత బంధు లబ్ధిదారులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా రిరుపేద కుటుంబానికి చెందిన తమకు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సహకారంతో మా గ్రామానికి 50 దళిత బంధు యూనిట్లు మంజూరుకాగా 47 కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 10లక్షలు చొప్పున లబ్ధి చేకూరిందన్నారు. దళిత బంధు యూనిట్ల మంజూరు విషయంలో ఏ ఒక్కరికి కూడా పైసా కూడా ఇవ్వలేదని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ రవీందర్‌రావు లబ్ధిదారులు ఎలిమినేటి రవి, వెంకటయ్య, హుస్సేన్, బాలయ్య, బాల్‌రాజు, శేఖర్, రవి, మల్లమ్మ, రజిత, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



పెద్దఅడిశర్ల పల్లి : మాట్లాడుతున్న లబ్ధిదారులు

పెద్దఅడిశర్లపల్లి : దళితుల కోరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న దళిత బంధులో ఎలాంటి అక్రమాలు జరగలేదని మండలంలోని రోళ్లకల్లు, పావురాలగట్టు దళిత బంధు లబ్ధిదారులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కావాలనే కొందరు దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మండలంలో దళిత బంధు లబ్ధిదారులకు పారదర్శకంగానే దళితబంధు అమలు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో రోళ్లకల్లు, పావురాలగట్టు దళిత బంధు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక



కొండమల్లేపల్లి : కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

కొండమల్లేపల్లి : మండలంలోని వర్ధమానిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పీల్యతండా, ఫకీర్‌పురం గ్రామాలకు చెందిన సుమారు వంద మంది గ్రామ శాఖ అధ్యక్షుడు మంగుతనాయక్ ఆధ్వర్యంలో సోమవారం దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లు రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరుతున్నార న్నారు. సర్పంచులు కుంభం శ్రీనివాస్‌గౌడ్, రమావత్ రమేశ్, ఉప సర్పంచ్ గంధం సురేష్, కేసాని లింగారెడ్డి, మేకల శ్రీనివాస్‌యాదవ్, ఎంపీటీసీ తిరుపతమ్మ, కాశయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : మండల పరిధిలోని కిష్టరాంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలె ముత్తయ్య, ఏర్పుల హరికృష్ణతో పాటు మరికొంత మంది కాంగ్రెస్ నాయకులు సోమవారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొండల్‌రెడ్డి, శ్రీను, కృష్ణయ్య, పెద్దయ్య, పుల్లయ్య, నరేందర్, శ్రీశైలం పాల్గొన్నారు.

వసతులను సద్వినియోగం చేసుకోవాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

మిర్యాలగూడ : స్థానిక కేఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని మౌలిక వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోని పరీక్షలో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళాశాల బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భిక్షమయ్య, పీడీ ఫ్రాన్సిస్, అధ్యాపకులు సునంద, కోటయ్య, రమాదేవి, రవి, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

మిర్యాలగూడ టౌన్ : అకాల వర్షం కారణంగా మండలంలోని అవంతిపుర ం వ్యవసాయ మార్కెట్‌లో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేసి వాటికి మద్దతు ధరను చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అవంతిపురంలోని రైతులు, మిర్యాలగూడలోని ఆటో కార్మికులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తడిసిన ధాన్యానికి మద్దతు ధరను చెల్లించి ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనాలన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన చేస్తానని హెచ్చరించారు.

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

వేములపల్లి : మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలనివైద్య సిబ్బందిని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని ఆయన తనిఖీ చేసి ప్రతి మంగళవారం మహిళలకు నిర్వహించే ఆరోగ్య పరీక్షల నిర్వహణ తీరును, చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చిన ప్రతి మహిళకు శరీర బరువు, కేన్సర్, మోనోపాజ్ నిర్వహణ, మూత్రనాళ ఇన్ఫెక్షన్, రుతుస్రావ సమ్యలు, సుఖవ్యాధుల వంటి 8రకాల ఆరోగ్య సమస్యలపై ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించి వాటికి అవసరమైన చికిత్సలు అందేలా చూడాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పుల సంఖ్య పెరిగేలా వైద్యులు కృషి చేయాలన్నారు. రోగుల పట్ల వైద్య సిబ్బంది స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కేస రవి, వైద్యాధికారి సుచరిత, పీహెచ్ఎన్ పద్మ, సూపర్‌వైజర్ కాంతమ్మ, శౌరీలు శోభా, నరేష్, నాగమణి, ఎల్‌టీ శ్రీనివాస్, నరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



పీహెచ్‌సీ వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్

అకాల వర్షం.. తడిసిన ధాన్యం



తిరుమలగిరిలో వర్షానికి తడిసిన ధాన్యం బస్తాలు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలో ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి ఐకేపీ కేంద్రాల్లోని ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ఆదివారం అర్థరాత్రి భారీ ఈదురు గాలులతో రాత్రి మొత్తం కురవడంతో కాంటా వేసిన బస్తాల్లోని ధాన్యం పూర్తిగా తడిసింది. మండలంలోని తిరుమలగిరి, నేతాపురం, అల్వాల, కొంపల్లి, శిల్గాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సుమారు 4 300 బస్తాల ధాన్యం తడిసిపోయినట్లు అధికారులు తెలుపుతున్నారు. ధాన్యాన్ని కాంటా వేసి రెండు రోజులు అవుతున్నా లారీల కొరతతో లారీలు రాకపోవడంతో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. కాంటా వేసిన ధాన్యాన్ని తరలించేందుకు ఇప్పటి కిప్పుడు 15లారీలు అవసరమని అధికారులు పేర్కొంటున్నారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని తహసీల్దార్ పాండు నాయక్ పరిశీలించారు.

తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలి

పెద్దఅడిశర్లపల్లి : ఈ నెల 7న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు రమావత్ రమేష్‌నాయక్ కోరారు.సోమవారం మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద భరోసా సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు ధర్మపురం శ్రీనివాస్, నాయకులు లలిత, బాలునాయక్, అజయ్, ఈదయ్య, చంటి, అంబేద్కర్ పాల్గొన్నారు. 01హెపెద్దవూర : ఈ నెల 7న బీఎస్పీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ భరోసా సభకు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు కుక్కమూడి ముత్యాలు అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోని జాతీయ నాయకుల విగ్రహాల ముందు తెలంగాణ భరోసా సభ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈసం రమేష్, ఆదిమళ్ల సత్యనారాయణ, మేదరి శేఖర్, ఎలిమినేటి వెంకన్న, తరి రవి పాల్గొన్నారు.



పెద్దవూర : పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కొండమల్లేపల్లి : మే 7న సరూర్‌నగర్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పేట హరికృష్ణ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సభకు జాతీయ అధ్యక్షురాలు మాయావతి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా కన్వీనర్ లలిత, బాలునాయక్, అజయ్‌నాయక్, తరుణ్‌చారి, మంగునాయక్, ఇంద్రావత్ వినోద్‌నాయక్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

పెద్దఅడిశర్లపల్లి : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని దేవరకొండ ఆర్డీఓ గోపిరాం నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని ఘనపురం , కోదండాపురం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన ధాన్యంను ఆరబోయాలన్నారు. రైతు పండించిన ప్రతి ధాన్యం గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. తేమ శాతం ఉన్న ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ లాల్ బహదూర్, రెవెన్యూ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం పరిశీలన

మిర్యాలగూడ టౌన్ : అకాల వర్షాల కార ణంగా ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం తడి ముద్దైతే రైతులు కన్నీటి పర్యంతం అవుతుంటే అధికారులు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నిమ్మకునీరేత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, రాష్ట్ర నేత గాయం ఉపేందర్‌రెడ్డిలు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామ పంచాయతీలోని ఐకేపీ కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగయ్యయాదవ్, సైదులు, స్థానిక సర్పంచ్ వెంకన్న, ఎంపీటీసీ బలరాంనాయక్, నాయకలు వెంకట్‌రెడ్డి, మహ్మద్ గౌస్, కరుణాకర్‌రెడ్డి, రామచంద్రు, నగేష్, శ్రీనివాస్ ఉన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీల ఎన్నిక

మాడుగులపల్లి: మండలంలోని ఆగామోత్కూర్‌లో ఆ గ్రామ భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొల్లికొండ ప్రశాంత్, ఉపాధ్యక్షుడిగా అవిరెండ్ల చిన్నసైదులు, ప్రధాన కార్యదర్శిగా పెద్ద సైదులు, కోశాధికారిగా అవిరెండ్ల సత్యం, సహాయ కార్యదర్శిగా నగేష్, గౌరవ సలహాదారుగా పిల్లల మధుతోపాటు పలువురిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని పలు సంఘాల నాయకులు అభినందించారు.

చింతపల్లి : చింతపల్లి మండల భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఆ సంఘం మండల అధ్యక్షుడిగా శ్రీరాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మికులు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దిరాజు, జడియం రమేశ్, అశోక్, నగేశ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.